నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 30 ఏప్రిల్ 2024
తెలంగాణ ప్రాంతీయం
పేజీలు : 08

## సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిన అడిషనల్ కలెక్టర్ ప్రియాంక



వివరాలు 4లో

# నీలం ప్రచారం
# జన నీరాజనం



- జనప్రభంజనంలా జగదేవ్ పూర్
- బిజెపి బీఆర్ఎస్ ఏం చేశాయి?
- కార్నర్ సమావేశంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు



### బిజెపి, బీఆర్ఎస్ ఏం చేశాయి?

ఈ రాష్ట్రానికి బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఏం చేశాయో? చెప్పాలని నీలం మధు ఇరుపార్టీలను ప్రశ్నించారు. ఆయన జగదేవ్ పూర్ గాంధీ సెంటర్ లో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లో మధు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని బిఆర్ఎస్, బిజెపి అడుగుతున్నాయని, వాస్తవానికి కాంగ్రెస్ పార్టీయే అన్నీ చేసిందని గుర్తుంచు కోవాలన్నారు. మెదక్ పార్లమెంటు నుండి ఎంపీగా గెలిచి ప్రధాని అయిన స్వర్గీయ ఇందిరాగాంధీ ఈ ప్రాంతానికి ఎన్నో కంపెనీలు ఫ్యాక్టరీలను తీసుకొచ్చారని గుర్తుచేసారు. తద్వారా ఎంతోమందికి ఉపాధి కలిగిందన్నారు. ఇందిరా పోటీ చేసినటువంటి గడ్డ నుండి తనకు ఎంపీగా పోటీ చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించిందని తెలిపారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి, పార్లమెంట్ పంపించాలని అభ్యర్థించారు.

**హైదరాబాద్ ఏప్రిల్ 29( నినాదం న్యూస్) :** మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గజ్వేల్ ప్రచారానికి జనం నీరాజనం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మధు గజ్వేల్ నియోజకవర్గం కొడకండ్ల, జగదేవ్ పూర్ లలో కు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు జగదేవ్ పూర్ నుంచి గాంధీ సెంటర్ వరకు సాగిన మధు రోడ్ షోలో భాగస్వాములయ్యారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తూముకుంట నరసింహారెడ్డి, ఎలక్షన్ కోఆర్డినేటర్ సురేందర్, ఎలక్షన్ రెడ్డి లతో కలిసి అభ్యర్థి నీలం మధు ప్రచార రథం నుంచి అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వివిధ గ్రామ అధ్యక్షులు ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగుల సర్టిఫికెట్ కావాలా..?
# ఓ 40వేలు కొట్టు..?

**వైకల్యాల కో రేటు..? స్థితి మంతులయితే.. గుంజుడేనా..?**

**వైద్య ఆరోగ్య శాఖలో నకిలీ సదరం సర్టిఫికెట్ల రొచ్చు..?**

### నిజంగా సదరం ధృవీకరణ అంత ఖరీదు అయినదా..?

తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో వికలాంగులు పెన్షన్ పథకం జన ఆకర్షణ పథకంగా ఓట్ల వర్షం కురిపిస్తుందని చెప్పవచ్చు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వికలాంగుల పెన్షన్ మొత్తం నెలకు ఒక ఇంటికి 3116 రూపాయలు ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం 4 వేల రూపాయలు పెన్షన్ దారులకు నెలనెలా అందిస్తోంది.ఉమ్మడి రాష్ట్రంలో సదరం సర్టిఫికెట్లు అంతగా డిమాండ్ ఉండకపోయేది. పెన్షన్ కొద్ది మొత్తంలో రూ.500 వెయ్యి ఉండటంతో లబ్ధిదారులు జనాలు ఆసక్తి చూపించకపోయేది. కానీ రాష్ట్రం విడిపోయిన తర్వాత ప్రభుత్వాలు పెన్షన్ మొత్తాన్ని పెంచడంతో అమాయకుల అవసరాలను పసిగట్టిన దళారులు డాక్టర్లు నిబంధనలు ఎంత కఠినంగా ఉన్నప్పటికీ రెండు చేతుల దండుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. అవినీతికి రుచిమరిగిన దళారులు బ్రోకర్లు పైరవీ కారుల అవతారం ఎత్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని కొందరు డాక్టర్లతో కుమ్మక్కు అయ్యి దండుకుంటున్నారనే ఆరోపణలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి.



- ప్రభుత్వ పెన్షన్ కోసం మంచి మనిషిని "పిచ్చివాడిని చేసిన" వైనం..?
- ఎన్ని నిబంధనలు పెట్టిన దళారులు డాక్టర్లదే ఇష్టరాజ్యం...?
- ప్రభుత్వ పథకాల కోసం అడ్డదారులు తొక్కుతున్న కొందరు..?
- సమాచారం కోసం దరఖాస్తు చేస్తే.. అంత భయమేలా..?
- నినాదం న్యూస్ చేతికి చిక్కిన సాక్షాలు ఎన్నో..?
- సదరం సర్టిఫికెట్ల నకిలీ మకిలపై ప్రత్యేక వరుస కథనాలు..

02 లో

**పాలేరు ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** సాంకేతిక పరిజ్ఞానంతో అక్రమార్కులకు చెక్ పెట్టాలని ప్రభుత్వాలు పలు సంస్కరణలు ప్రవేశ పెడుతు ఉన్న అక్రమార్కులు మాత్రం కొత్తదారులు వెతుక్కుంటూ తమ పనులను విజయవంతంగా ముగించుకుంటూ వేలాది రూపాయలు దండు కుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

## భారీ మెజార్టీతో
# గెలిపించండి

**మల్కాజ్గిరి ప్రజలకు అండగా ఉంటా: సీఎం రేవంత్ రెడ్డి**



అల్వాల్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) భారీ మెజార్టీతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మల్కాజ్గిరి నియోజకవర్గం కౌకూర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

వివరాలు 3లో

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డిని కురుమ, యాదవులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**డిసిసిబి డైరెక్టర్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్**



**పాలేరు ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కేంద్ర మంత్రివర్యులు సురేందర్ రెడ్డి గారి తనయుడు, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వియ్యం కుడు రామ సహాయం రఘురాం రెడ్డి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్నారని, వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత కురుమ యాదవుల పై ఉందని డిసిసిబి డైరెక్టర్, జిల్లా అఖిలభారత యాదవ మహాసభ గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు . సోమవారం నెలకొండపల్లి మండల కేంద్రంలో జరిగిన యాదవ కురుమ ముఖ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యాదవ కురుమలకు 1993 వరకు ఎలాంటి గుర్తింపు లేదని, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మంత్రివర్యులు రఘువీరారెడ్డి యాదవ్ ఆధ్వర్యంలో గొర్రెల పెంపకం దారుల సంఘాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, 2006లో గొర్రెల పెంపకం దారులకు ఫెడరేషన్ ఏర్పాటు చేసింది, రుణాలు మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈనాడు మనం కాస్తో కూస్తో ప్రభుత్వాల నుండి గుర్తింపు వచ్చిందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యపడిందని, గత ప్రభుత్వం గొర్రెల పథకం మొదటి విడతలో లక్షా పాతిక వేల రూపాయలు ఇస్తామని చెప్పి, అధికారులు దళారులు ముఖ్య నాయకులు కలిసి ట్రాన్స్ పోర్ట్ వెహికల్ కి తప్పుడు నెంబర్లు చూపించి ఇవ్వకుండా ఇచ్చామని మోసం చేయడం జరిగిందని, ప్రభుత్వం మారిన తర్వాత ఈ వ్యవహారం బయటపడిందని, ఈ విషయంలో డైరెక్ట రేట్ లోని నలుగురు అధికారులను అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందని, కేసు పెండింగ్ లో ఉండటం వలన ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ఇవ్వలేకపోవడం జరిగిందని, మళ్ళీ మనం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని మన సమస్యల్ని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అందుకే కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి ని గెలిపించు కోవలసిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మాజీ డైరెక్టర్ మల్లె పోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములుయాదవ్, మండే వెంకటేష్, రవి, శేఖర్, లిక్కి హనుమంతరావు, చిలకల భూషయ్య, మన్నే రవి, మన్నే కోటేశ్వరరావు, మారుతి కోటి, మేకల శ్రీను, రెడ్డి బోయిన నవీన్, ఎర్రబోయిన నరసయ్య చిలకల లింగయ్య, బాలిని శ్రీశైలం పల్లెబోయిన శ్రీనివాస్, మన్నే శ్రీను, మెట్టెల నాగేశ్వరరావు, చిలకల ఎర్రయ్య పేరం నరేష్ చిలకల నగేష్, పరిటాల వలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సర్టిఫికెట్ కావాలా..? ఓ రూ.40వేలు కొట్టు..?

- వైకల్యాల కో రేటు..? స్థితి మంతులయితే.. గుంజుడేనా..?
- వైద్య ఆరోగ్య శాఖలో నకిలీ సదరం సర్టిఫికెట్ల రొచ్చు..?
- ప్రభుత్వ పెన్షన్ కోసం మంచి లిమనిషిని "పిచ్చివాడిని చేసిన" వైనం..?
- ఎన్ని నిబంధనలు పెట్టిన దళారులు డాక్టర్లదే ఇష్టరాజ్యం...?
- ప్రభుత్వ పథకాల కోసం అడ్డదారులు తొక్కుతున్న కొందరు..?
- సమాచారం కోసం దరఖాస్తు చేస్తే.. అంత భయమేలా..?
- నినాదం న్యూస్ చేతికి చిక్కిన సాక్షాలు ఎన్నో..?
- సదరం సర్టిఫికెట్ల నకిలీ మకిలపై ప్రత్యేక వరుస కథనాలు..



**పాలేరు ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** సాంకేతిక పరిజ్ఞానంతో అక్రమార్కులకు చెక్ పెట్టాలని ప్రభుత్వాలు పలు సంస్కరణలు ప్రవేశ పెడుతు ఉన్న అక్రమార్కులు మాత్రం కొత్తదారులు వెతుక్కుంటూ తమ పనులను విజయవంతంగా ముగించుకుంటూ వేలాది రూపాయలు దండు కుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

### నిజంగా సదరం దృవీకరణ అంత ఖరీదు అయినదా..?

తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో వికలాంగులు పెన్షన్ పథకం జన ఆకర్షణ పథకంగా ఓట్ల వర్షం కురిపిస్తుందని చెప్పవచ్చు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వికలాంగుల పెన్షన్ మొత్తం నెలకు ఒక ఇంటికి 3116 రూపాయలు ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం 4 వేల రూపాయలు పెన్షన్ దారులకు నెలనెలా అందిస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో సదరం సర్టిఫికెట్లు అంతగా డిమాండ్ ఉండకపోయేది. పెన్షన్ కొద్ది మొత్తంలో 500 వెయ్యి రూపాయ లు గా ఉండటంతో లబ్ధిదారులు జనాలు ఆసక్తి చూపించకపోయేది. కానీ రాష్ట్రం విడిపోయిన తర్వాత ప్రభుత్వాలు పెన్షన్ మొత్తాన్ని పెంచడం తో అమాయకుల అవసరాలను పసిగట్టిన దళారులు డాక్టర్లు నిబంధనలు ఎంత కఠినంగా ఉన్నప్పటికీ రెండు చేతుల దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అవినీతికి రుచిమరిగిన దళారులు బ్రోకర్లు పైరవీ కారుల అవతారం ఎత్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని కొందరు డాక్టర్లతో కుమ్మక్కు అయ్యి దండుకుంటున్నారనే ఆరోపణలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి.

### వైకల్యాల కో రేటు.. స్థితిమంతులైతే గుంజుడేనా..?

సదరం సర్టిఫికెట్లలో అవినీతి మరకలు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. లబ్ధిదారులు కొద్దిగా స్థితి మంతులు అయితే 40 వేల వరకు దళారులకు డాక్టర్లకు ముడుపులు ముట్ట చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది. నేలకొండపల్లి కూసుమంచి తిరుమలాయపాలెం ముదిగొండ లాంటి చోట్ల అనేకమంది సర్టిఫికెట్లు పొంది దర్జాగా ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరం సర్టిఫికెట్ ఉంటే వికలాంగుల పెన్షన్ పొందేందుకు అర్హతగా ప్రభుత్వం నిర్ణయించడంతో దళారులు డాక్టర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కొందరు సదరం క్యాంపులు నిర్వహించేటప్పుడు అమాయక జనాలనుండి లక్షలాది రూపాయలు కూడా వసూలు చేసిన నేపథ్యాలు కోకోలుగా ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో పేన్షన్ మొత్తాన్ని పెంచే క్రమంలో ప్రభుత్వం విధాన ప్రకటన చేయగానే నిర్వహించిన సదరం క్యాంపులలో సంబంధిత దళారులు డాక్టర్లు సిబ్బంది విచ్చలవిడిగా దండుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

స్లాట్ బుకింగ్ నుండి సర్టిఫికెట్ చేరేవరకు మూడు నాలుగు దపాలుగా డబ్బులు దండు కుంటారనే ఆరోపణలు బహిరంగ రహస్యమే నని దళారుల చేతుల్లో మోసపోయి సర్టిఫికెట్లు రాని కొందరు ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఆయా గ్రామాలలో రచ్చబండ పంచాయతీలు కూడా నిర్వహించినట్లు సమాచారం అందుతోంది. దళారుల చేతుల్లో మోసపోయిన వారు కొందరు సదరం సర్టిఫికెట్ల కోసం ధాన్యము అమ్మి వడ్డీలకి తెచ్చి మరి దళారులకు అందజేసినట్లు మోసపోయిన పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. ఆయా గ్రామాలలో పంచాయతీలు జరిగి సెటిల్మెంట్ చేసిన సందర్భాలు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయి. లిసమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేస్తే వివరాలు ఇవ్వటానికి భయమేలా..? కాగాపాలేరు నియోజకవర్గానికి చెందిన ఓ మండలానికి చెందిన వ్యక్తి దరఖాస్తు చేయగా నెలలు గడుస్తున్నా గాని వివరాలు అందజేసేం దుకు అధికారులు భయపడుతున్నారు. అదిగో సమాచారం ఇదిగో సమాచారం అంటూ కాలయాపన చేస్తూ ఉండటం విశేషం.

### దళారుల్లో మీ సేవ నిర్వాహకులు కూడా ఉన్నారా..?

సదరం సర్టిఫికెట్ల నకిలీ మజిలీలో కొందరు మీ సేవ నిర్వాహకులు కూడా హస్తం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అప్పుడప్పుడు పడే సదరం స్లాట్ లో బుకింగ్ వ్యవహారంలోనూ ప్రభుత్వ నిబంధనలు మేరకు వసూలు చేయకుండా స్లాట్లు అయిపోయినాయి అని కృత్రిమ డిమాండ్ ను పెంచి అడ్డగోలుగా దండుకుంటున్నారని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. సదరం క్యాంపుకు వెళ్లాలంటే ఆయా మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం బుక్ చేసిన రసీదులోని సమయం తేదీ ప్రకారం బాధితులు లబ్ధిదారులు సదరం క్యాంపు నిర్వహించే ప్రాంతాలకు చేరుకొని డాక్టర్లతో పరీక్షలు నిర్వహించు కోవాల్సి ఉంటుంది. దీంతో సదరం క్యాంపుకు వెళ్లాలంటే స్లాట్ బుకింగ్ తప్పనిసరికావటంతో కొందరు మీసేవ నిర్వాహకులు అందిన కాడికి దోచుకుంటున్నట్లు జిల్లా వ్యాప్తంగా ఆరోపణలు బలంగా వినిపిస్తు న్నాయి. ప్రభుత్వం ఫ్లాట్ రిలీజ్ చేసిన గంట రెండు గంటల్లోనే ఆయా మీసేవ కేంద్రాల నిర్వ హకులు చెప్పే సమాధానం ఒకటే స్లాట్లు అయి పోయినాయి. వచ్చే నెల చూద్దామనే సమాధా నాలు చెబుతున్నట్లు పలువురు బాధితులు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. కచ్చితంగా స్లాట్ బుక్ కావాలంటే తప్పనిసరిగా ఎక్కువ మొత్తం లో డబ్బులు చెల్లించుకోవాల్సి వస్తుందని పలు వురు బాధితులు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం అంతా దళారులకు పైరవీ కారు లకు తెలిసిందేనని మీసేవ కేంద్రాల నిర్వాహ కులతో వారికి కూడా లాలుచి ఉంటుందని ఆరోపిస్తున్నారు.

### మంచి వాడిని సైతం పిచ్చివాడిని చేసిన మాయదారి ప్రభుత్వ పెన్షన్ పథకం..?

నిత్యం జనాలతో కలిసి కలివిడిగా కార్యక్ర మాలు నిర్వహించే మనిషిని సైతం పిచ్చివాడిగా ధ్రువీకరణ పత్రంఅందించిన డాక్టర్లను ఏమనాలి అనిపలువురు జిల్లా ప్రజలు ఆరోపిస్తు న్నారు. మాయదారి ప్రభుత్వ పెన్షన్ కోసం 4 వేల రూపాయల నెలసరి డబ్బులు కోసం కక్కుర్తి పడిన కొందరు అవినీతికి అలవాటు పడిన దళారులుడాక్టర్లు జిల్లా విధాన పరిషత్ సిబ్బందిఆశ్రయించి ముడుపులు ముట్ట చెపితే ధ్రువీకరణ మాత్రం ఇచ్చి చేతులు దులుపుకు న్నారు. అవినీతి డబ్బులు కోసం ఎంతకైనా దిగజారుతారని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా విధాన పరిషత్ డాక్టర్లు సిబ్బంది చేసే సదరం లీలలపై జనం మండిపడుతున్నారు. సదరం దృవీకరణ పత్రాలలో రేపటి సంచికలో మరిన్ని సంచలన విషయాలు...?

## 3వ ర్యాంకు సాధించిన బండ్ల అఖిలకు ఘన సన్మానం

**మహేశ్వరం, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) :** కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం మంగళ పల్లి గ్రామానికి చెందిన మల్లేష్ కుమార్తె బండ్ల అఖిల చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేక మధ్యలోనే చదువు మానేయాలనే ఆలోచనలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చాటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశన్న ని సంప్రదించగా వెంటనే తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అమ్మాయిని హైదరాబాదులోని ప్రైవేటు కళాశాలలో చదివించగా అఖిల అమ్మాయికి రాష్ట్రంలోనే మూడవ ర్యాంక్ వచ్చేలా కృషి చేసిన ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఎంతగానో రుణపడి ఉంటామని అఖిల కుటుంబ సభ్యులు తెలిపారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వారి కుటుంబ సభ్యులతో కలిసి బండ్ల అఖిల ను ఘనంగా శాలువాతో సన్మానిం చారు. భవిష్యత్తులో అఖిల చదువుకు సంబంధించిన అంతా ఖర్చుని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ భరిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో శృతిలయ కల్చర్ అకాడమీ చైర్మన్ దాసు , అమనగల్ ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సుశీల, అభిమానులు మహి ళలు పెద్దలు స్నేహితులు బంధువులు మిత్రులు కార్యకర్తలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



భారీ మెజార్టీతో

# గెలిపించండి

## మల్కాజ్గిరి ప్రజలకు అండగా ఉంటా: సీఎం రేవంత్ రెడ్డి



అల్వాల్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) భారీ మెజార్టీతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మల్కాజ్గిరి నియోజకవర్గం కౌకూర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

ఆదివారం రాత్రి మల్కాజ్గిరి నియోజకవర్గం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి బీఆర్ఎస్ లు విధానాలపై విరుచుకుపడ్డాడు. అటు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఇటు రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రజల సంక్షేమం విస్మరించాయన్నారు. ప్రజల సంక్షేమం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమాతోంద న్నారు. మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు మాట్లాడుతూ అన్ని విధాలుగా అండగా ఉంటానని హనుమంతరావు అన్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి తనకు హామీ ఇచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముగ్గురు మహిళలు ఎంపీగా పోటీల్లో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మహేందర్ రెడ్డి, కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మోడీ ప్రభుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా మేడే జరుపుదాం

## - మావోయిస్టు పార్టీ జెఎండబ్ల్యుపి కమిటీ పిలుపు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిథి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) :** భారత విప్లవోద్యమంపైన, భారత విప్లవ ప్రజానీకంపై కొనసాగిస్తున్న హిందుత్వ బీజేపీ మోడీ ప్రభుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా కార్మికవర్గ విప్లవ స్ఫూర్తితో గ్రామగ్రామాన మేడే వేడుకలు జరుపుకోవాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఆ మేరకు సోమవారం జయశంకర్ భూపాలపల్లి – ములుగు – వరంగల్ – పెద్దపల్లి (జెఎండబ్ల్యుపి) డివిజన్ కమిటీ పేరిట ప్రకటన విడుదల చేసింది భారత విప్లవోద్యమాన్ని కాపాడుకుందాం. సమసమాజ స్థాపనకై పోరాడుదాం అంటూ కమిటీ పేర్కొంది. తమ హక్కుల సాధన కోసం ప్రాణాలర్పించిన శ్రమ జీవులందరికి విప్లవ జోహార్లు అర్పించింది. సామ్రాజ్యవాదానికి తమతమ దేశాల్లో దళారీ దోపిడి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడుతున్న ప్రపంచ కార్మిక వర్గానికి ఈ సందర్భంగా రెడ్ శెల్యూట్ చెప్పింది. "మేడే" ప్రపంచ కార్మిక వర్గ పోరాట దీక్షా దినమని, కార్మికవర్గం స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం తన బలబలాలను బేరీజు వేసుకొని నిర్విరా మంగా మరింత దృఢ నిశ్చయంతో పోరాడడానికి తమ శక్తినంతటిని సమీకరించేందుకు నడుం బిగించే దినంగా పేర్కొంది. నేడు ప్రపంచ సామ్రాజ్యవాదం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ఈ సంక్షోభం నుండి బయట పడడానికి ప్రపంచ మార్కెట్ కోసం యుద్ధాలను సృష్టించడం, యుద్ధాలు చేయడం, వారి దళారీ ప్రభుత్వాల ద్వారా నయా ఆర్థిక విధానాలను అమలు చేయించడం, కార్మిక శ్రమ శక్తిని, వెనుకబడిన దేశాల సంపదలను దోచుకుంటూ కుట్రలకు కుతంత్రాలకు పాల్పడుతుందని ఆరోపించింది. ఇందులో భాగంగానే దోపిడి దళారీ ప్రభుత్వం వారి రాజప్రసాదమైన అంతఃపురం లాంటి పార్లమెంట్‌లో కార్పోరేట్లకు అనుకూలంగాను, కార్మిక వ్యతిరేక, వ్యవసాయ వ్యతిరేక, జాతుల, ఆదివాసులు స్వయం ప్రతిపత్తి, మతమైనార్టీల వ్యతిరేక చట్టాలను చేసి ప్రజల హక్కుల్ని కాలరాస్తూ తమ దోపిడి వర్గ స్వభావాన్ని బీజేపీ మోడీ ప్రభుత్వం బయట పెట్టుకుందని ఆరోపించింది. భారత దేశాన్ని హిందూ దేశంగా మార్చాలనే కలను నేరవర్చే క్రమంలో అన్ని సెక్షన్ల ప్రజల హక్కుల్ని, స్వేచ్ఛను కాలరాస్తున్న నేపథ్యంలో ప్రజలు పోరాట మార్గం ఎంచుకుంటున్నారని పేర్కొంది. ఈ పోరాటాలకు మావోయిస్టు పార్టీ నాయకత్వం వహించే అవకాశం ఉన్నందున భారత దోపిడి వర్గ ఏజెంట్స్ అయిన మోడీ, అమిత్ షాలు భారత విప్లవోద్యమ అంతమే తమ పంతం అంటూ పోలీస్ అధికారులకు ఆదేశాలిస్తూ డ్రోన్‌లు, హెలికాప్టర్ల, యుద్ధ ట్యాంకుల, రాకెట్ లాంచర్ల ద్వారా ఫాసిస్టు దాడులను చేయిస్తూ హింసకు పాల్పడుతున్నట్లు పేర్కొంది. సమసమాజ స్థాపనే లక్ష్యంగా పని చేస్తున్న విప్లవోద్యమాన్ని, విప్లవ పార్టీని శత్రు ఫాసిస్టు దాడుల నుండి కాపాడుకోవలసిన గురుతరమైన బాధ్యత పీడిత ప్రజలపైన, మరీ ముఖ్యంగా కార్మికవర్గం పైన వుందని తెలిపింది. ప్రతి కమ్యూనిస్టు పార్టీ లేదా కార్మికవర్గ పార్టీల పోరాట లక్ష్యం సమసమాజ స్థాపనే కనుక ఈ పార్టీలకు వేర్వేరు ప్రయోజనాలు ఉండవని మహోపాధ్యాయుడు మార్క్స్ బోధనను గమనంలో పెట్టుకోవాలని గుర్తు చేసింది. ఇప్పటికే ప్రపంచ కార్మిక వర్గం భారత విప్లవోద్యమాన్ని కాపాడుకోవడానికి నడుం బిగించి బీజేపీ మోడీ ప్రభుత్వ ఫాసిస్టు దాడులకు వ్యతిరేంగా ఉద్యమాలను నిర్మిస్తుందని, కావున భారత కార్మిక వర్గం వేర్వేరు జెండాల క్రింద అనగా కార్మిక వర్గ పార్టీలు, కార్మిక సంఘాల, ట్రేడ్ యూనియన్లలో సంఘటితమై ఉన్న 2024 మేడే సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రగామి దళమైన మావోయిస్టు నాయకత్వంలో నడుస్తున్న విప్లవోద్యమంపై బీజేపీ మోడీ ప్రభుత్వ ఫాసిస్టు 'ఆపరేషన్ కగార్' దాడులను (ఫాసి జాన్ని) ఎక్స్ పోజ్ చేస్తూనే సంఘీభావ ఉద్యమా లు నిర్మించాలని మావోయిస్టు పార్టీ విజ్ఞప్తి చేసిం ది. ప్రియమైన కార్మిక, కర్షకులు, వ్యవసాయ కూలీలు, వలస కార్మికులు,హమాలీలు, మేస్త్రీలు, రక్షవాలలు, డ్రైవర్లు, సఫాయి కార్మికులు, పూలు, పండ్లు అమ్ముకునే వారు, డాక్టర్లు, నర్సులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, కార్మిక వర్గ మేదా వులు, జర్నలిస్టులు, మానవ హక్కుల కార్య కర్తలు, పీడిత ప్రజలు మేడేలో పాల్గొనాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది

## ఘనంగా డిగ్రీ విద్యార్థులకు వీడ్కోలు



**మహేశ్వరం, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):** యువత బంగారం భవిష్యత్తు విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బాల భాస్కర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ ప్రభుత్వ సిటీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు వీడ్కోలు పార్టీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రిన్సిపాల్ బాల భాస్కర్, ప్రొఫెసర్లు శుక్ల, శంకర్, భాస్కర్, లతా రాణి, శ్రీనివాస్, తిరుపతి, సుజాత, శాంతి, సుధాతో కలిసి సామాజికశాస్త్రాల విభాగలవిద్యార్థులకు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులందరూ సివిల్ సర్వీస్ రిపేర్ కావాలని, ఐఏఎస్, ఐపీఎస్ సాధించాలని పేదరికం అడ్డు కాదని దృఢ సంకల్పంతో తమ లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు.నవ సమాజం దేశ పురోగతి ఉజ్వల భవిష్యత్తు, అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమని అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. నేటి సమాజం అభివృద్ధిలో విద్యార్థినుల పాత్ర ప్రత్యేకమని గర్వకారణం, నేటి సమాజంలో ప్రతిభ నైపుణ్యం ఆత్మస్థైర్యాన్ని పెంపుదించుకోవాలన్నారు. ఆత్మవిశ్వాసం కలిగి చరిత్ర సంస్కృతి సాంప్రదాయాలను అనుసరించడం ద్వారా మరింత అభివృద్ధి సాధించగలుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి పట్నాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం

**చొప్పదండి ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)** మండల కేంద్రంలోని ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి పట్నాలలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులసంఘాల ఆధ్వర్యంలో జరుపుకుంటున్న ఈ పండుగ ఐకమత్యాన్ని, భక్తి భావాన్ని చాటుతుందన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో చొప్పదండి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆయనవెంట మండల పలు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



## పాత మార్కెట్ యార్డులో షెడ్డు ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి

### అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)** పాత మార్కెట్ యార్డులో హమాలీలకు దడవాయులకు గతంలో ఉన్న షెడ్డు తీసివేయడంతో నిలువ నీడ లేకుండా చేశారని షెడ్డు ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు నూతన మార్కెట్ యార్డ్ ఏర్పాటు అయిన అనంతరం పాత మార్కెట్ యార్డ్ ను పట్టించుకోకపోవడం హమాలీలకు నిత్యం పనివేళల్లో పనిచేసిన అనంతరం భోజనానికి షెడ్డు లేకపోవడం ఉండడానికి ఎండకు వానకు గతంలో ఉన్న షెడ్డు లేకపోవడం చేత కొత్త షెడ్డు ఏర్పాటుకు అనుమతివ్వాలని కలెక్టర్ కు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తున్నట్లు అఖిలపక్ష అధ్యక్షులు కోరారు ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా పాత మార్కెట్ యార్డులో కనీసం షెడ్డు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు కార్యక్రమంలో హమాలీలతోపాటు ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్ శివకుమార్ రాములు తదితరులు పాల్గొన్నారు .

## సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిన అడిషనల్ కలెక్టర్



**కోదాడ,ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ లో రహదారి పక్కన గల ప్రభుత్వ భూమిలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు అడిషనల్ కలెక్టర్ ప్రియాంక స్థలాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శాంతినగర్ లో రహదారి పక్కన సుమారు నాలుగు ఎకరాల ప్రభుత్వభూమినీ పరిశీలించారు. కోదాడ నియోజకవర్గానికి శాంతినగర్ గ్రామాన్ని ఎంపిక చేశారు.ఈ మేరకు ప్రతిపాదనల నివేదికలు పై అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతులతో సోలార్ ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆర్డీఓ సూర్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో పంచాయతీ కార్యదర్శి మృతి



**మల్లాపూర్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా గతంలో విధులు నిర్వహించిన భారతి. సోమవారం రాజేశ్వర్ రావుపేట గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న క్రమంలో గుండెపోటుతో మృతి చెందారు. మల్లాపూర్ మండల వాసులకు మృతి చెందిన విషయం తెలియడంతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. మల్లాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాజేందర్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శులు భారతి మృతి చెందడంతో మౌనం పాటించారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

## విజయవంతమైన ఓటరు శోభాయాత్ర

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)** మే 13వ తేదీన ప్రతి ఓటరు ఖచ్చితంగా ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ పిలుపు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటరు తన ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్లకు అవగాహన కల్పించేందుకు చేపడుతున్న స్వీప్ యాక్టివిటీ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సబ్బండ వర్గాల ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, కవులు, కళాకారులతో వనపర్తి జిల్లాలో సాయంత్రం వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన మెగా ర్యాలీ అత్యంత విజయవంతంగా పూర్తి అయ్యింది. ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం, ప్రభుత్వ బాలుర పాటశాల మైదానం, ఇందిరా పార్కు ఇలా మూడు దిక్కుల నుండి వేలాదిగా తరలి వచ్చిన సబ్బండ వర్గాల ప్రజలు





ప్లకార్డులు, మేము ఖచ్చితంగా ఓటు వేస్తాం అనే నినాదాలతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందుకు గుమికూడారు. ఈ సందర్భంగా కలెక్టర్ ర్యాలీ నీ ఉద్దేశించి మాట్లాడుతూ మే 13వ తేదీన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఓటరు స్లిప్ ఇంటింటికీవచ్చిఇవ్వడంజరుగుతుందన్నారు. తన ఓటు ఎక్కడ ఉంది, ఏ ఏరియాలో ఉంది అనే వివరాలు స్లిప్ లో ఉంటుందని అది తెలుసుకొని నవ ఓటర్లు, మహిళలు, దివ్యంగులూ, వయసు పైబడిన వారితో సహా ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే సి.విజిల్ యాప్ లేదా 1950 టోల్ ఫ్రీ నెంబరు కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి మాట్లాడుతూ మే 13న జిల్లాలోని ప్రతి ఓటరు తన ఓటును నిర్భయంగా తనకు నచ్చిన అభ్యర్థికి వేయాలని కానీ ఖచ్చితంగా ఓటు వేయాలని కోరారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరించినా, భయభ్రాంతులకు గురి చేసినా పోలీస్ యంత్రాంగంలో ఎవరికైనా ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఓటరు నిర్భయంగా ఓటు వేయాలని అందుకు పోలీస్ యంత్రాంగం రక్షణగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ర్యాలీ లో వచ్చిన వారందరితో జిల్లా కలెక్టర్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.

# గంజాయి సాగు కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ (నినాదం న్యూస్)** లైన్ డిపార్ట్మెంట్ లు అన్ని సమన్వయంతో పని చేస్తూ వనపర్తి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దుదామని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ సూచించారు. సోమవారం మధ్యాహ్నం ఐ .డి. ఒ.సి. లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న నియంత్రణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయాల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల జరిగే అనర్థాల పై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ గంజాయి సాగు జరుగకుండా వ్యవసాయ విస్తీర్ణాధికారులు దృష్టి పెట్టాలని సూచించారు.







ఆబ్కారీ, పోలీస్ శాఖ వారు గట్టి నిఘా పెట్టాలని, మెడికల్ షాపులో నిషేధిత మందుల అమ్మకం జరగకుండా వైద్య శాఖ పర్యవేక్షణ చేయాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, ఆర్డీఓ పద్మావతి, వైద్య అధికారి జయచంద్ర మోహన్, విద్యా శాఖ తరపున విజయలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ఎన్నికలను శాంతియుతవతావరణంలో నిర్వహించేందుకు

# అభ్యర్థులందరూ సహకరించాలి

### జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు,సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి

**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 29(నినాదం న్యూస్) :**నల్గొండ పార్లమెంటు ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుతవతావరణంలో నిర్వహించేందుకు లోక సభ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులందరూ సహకరించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు,సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి కోరారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థులతో ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి చాంబర్లో సమావేశమయ్యారు. నల్గొండ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి బాగా అమలు చేస్తున్నారని, లోక సభ ఎన్నికలలో పోటీల్లో ఉన్న అభ్యర్థులు సైతం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, నియమ నిబంధనలను తు. చ తప్పక పాటిస్తూ ఎన్నికల సంఘానికి సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎవరైనా ఉల్లంఘించినట్లు తమ దృష్టికి తీసుకువస్తే తగు చర్య తీసుకుంటామని తెలిపారు .జిల్లాలో లోక సభ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎక్కువ మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసేలా సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన మాట్లాడుతూ లోక సభ ఎన్నికలలో భాగంగా నల్గొండ పార్లమెంట్ స్థానానికి మొత్తం 31 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, సోమవారం 9 మంది అభ్యర్థులు



వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, 22 మంది పోటీలో ఉండగా, వారికి గుర్తులు సైతం కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజు నుండి వారి ఎన్నికల ఖర్చులను నమోదు చేయడం జరుగుతుందని ,అభ్యర్థులు పూర్తిగా ఖర్చులకు సంబంధించిన అంశాలను అవగాహన కలిగి ఉండాలని కోరారు. అదేవిధంగా అభ్యర్థుల ఎన్నికల ఏజెంట్లను సైతం నియమించడం జరుగుతుందని వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం డిప్యూటీఆర్ఓ ,స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మంచిర్యాల్ మున్సిపాలిటీ అవుట్ సోర్సింగ్ కార్మికుల వేదన

**మంచిర్యాల్ టౌన్ ఏప్రిల్ 29 (నినాదం న్యూస్ ):**
మంచిర్యాల పురపాలక సంఘంలో దాదాపు 400 మంది అవుట్ సోర్సింగ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నట్టు సమాచారం. కొంతమంది కాంట్రాక్టు కంపెనీల యజమానులు వారి ఇష్ట రీతిన కార్మికులను విధుల నుండి తప్పిస్తున్నట్టు సమాచారం, వీరు ఇస్తారేతినా వ్యవహరిస్తున్న పురపాలక సంఘం అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. కాంట్రాక్టు యజమానులు వారి చేష్టలతో కార్మికులకు నరకయాతన చూపెడుతున్నారు. సరైన సమయంలో సైతం జీతభత్యాలు అందించే నాధుడు లేడు. వారికి పేస్కేలుగా పదిహేను వేల రూపాయలు ఇస్తున్నట్టుగా తెలియ వచ్చింది. 15 వేల రూపాయలలో ఈ ఎస్ ఐ పీఎఫ్ కటింగ్ మినహా పదివేల రూపాయలు అందిస్తున్నట్టు సమాచారం. వీరు ప్రతిరోజు ఉదయం 5 గంటల ప్రాంతం నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విధులను నిర్వహిస్తుంటారు. ప్రస్తుత వేసవి కాలం వీరికి వేసవి తాపానికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందివ్వలేదని కార్మికులు తెలుపుతున్నాను. ఉష్ణోగ్రతకు కార్మికులు డీహైడ్రేషన్ అవి వడదెబ్బ తగిలే అవకాశం లేకపోలేదు. వీరికి అందించే చాలీచాలని జీతంతో కుటుంబాన్ని ఎలా పోషించాలో తెలియక సతమతమవుతున్నారు. ప్రస్తుత కాలక్రమంలో ఒక కుటుంబం జీవించడానికి 25 వేల రూపాయలు కుటుంబ మౌలిక అవసరాలకు సరిపోయే అవకాశం ఉంది. కానీ వీరికి అందించే పదిహేను వేల రూపాయల జీతంలో కార్మికులు బతుకు బండిని లాగాల్సిన పరిస్థితి నెలకొంది. వీరు ప్రజలకు చేసే పారిశుధ్య పనులు వెలకట్టలేనివి అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నత అధికారులు స్పందించి వీరికి సరైన జీతభత్యాలు అందించాలని కార్మికులు వేడుకుంటున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిద్దాం

**- జూలపల్లి లో ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు**
**- కారు గుర్తుకు ఓటు వేసి కొప్పులను ఆశీర్వదించండి**
**- పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు ప్రచారం**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 29 నినాదం న్యూస్:**
కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు జూలపల్లి లో ఇంటింటా ప్రచారానికి వెళ్లి పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. దేవుళ్ల మీద ఒట్టు వేసి పథకాలను వాయిదాలు వేయడంలో ఆంతర్యం ఏమిటన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రజలకు ఇబ్బందులు మొదలయ్యాయనీ, ప్రజల పక్షాన నిలబడి పోరాడేందుకు ఈ ఎన్ని కల్లో కొప్పుల ఈశ్వర్ ని గెలిపించాలని కోరారు. ఇప్పటికే రైతు బంధు, రైతు రుణమాఫీ చేయకుండా రైతు లను ఆగం పట్టిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించారని అన్నారు. మళ్లీ కేసీఆర్ వల్లనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మీ, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్, మండల మహిళ అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, మాజీ ప్రజాప్రతినిధులు గుర్రం లక్ష్మిమల్లు, బాద్రపు మల్లేష్, నీలం సరిత, పెండ్లి నారాయణ, జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోల్దాసరి సాయి కుమార్, బీఆర్ఎస్ నాయకులు రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, ఇటవేన కొమురయ్య, నడిగొట్టు సంపత్, ఎలబోయిన రాంమూర్తి, కొలిపాక శంకర్, అనవేన దేవేందర్, ఇరుగురాల తిరుపతి, ఆకనపల్లి సుధాకర్, దండేపల్లి రాజయ్య, అనవేన భూమయ్య, చొప్పరి శ్రీనివాస్, సాగర్ల పవన్ కుమార్, పంథాకాని రవి, జే.హరీష్, తోట రాజ్ కుమార్, అనవేన అశోక్, లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుడిగా స్థానికుడిగా ఒక్క అవకాశం ఇవ్వండి

**-కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు బూటకపు హామీలు..**
**-కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే కొనసాగుతున్నాయి**
**-బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఒక్క అవకాశం కల్పించండి**
**-2వ ఇంక్లైన్ ఎన్నికల ప్రచారంలో మాజీ,మంత్రి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**



**గోదావరిఖని ఏప్రిల్ 29 (నినాదం న్యూస్ ):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజల్లో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత మొదలైందని, ప్రజలు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారని మాజీ మంత్రి, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు సోమవారం 2వ ఇంక్లైన్ లో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సింగరేణి కార్మికులను కలిసి ఒక అవకాశం ఆయన ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు బూటకపు హామీలని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే ఇంకా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని తెలిపారు. సింగరేణి కార్మిక సమస్యలు తెలిసి గుర్తిస్తాయి అవగాహన కలిగిన వ్యక్తిగా తనను ఆదరించాలన్నారు. హైదరాబాద్ కు చెందిన వీకెండ్ నాయకులకు సింగరేణి సమస్యలపై ఎలాంటి అవగాహన ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. సింగరేణి కార్మికుడిగా స్థానికుడిగా ఒక్క అవకాశం కల్పిస్తే కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తానని ఆయన కార్మికులను కోరారు. సింగరేణిలో పోయిన డిపెండెంట్ ఉద్యోగాలను తీసుకువచ్చి మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా సింగరేణి కార్మికుల సమస్యలపై పోరాడుతానన్నారు. హైదరాబాద్ నాయకుల వల్ల ఎటువంటి అభివృద్ధి జరగదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజ లు ఎన్నో ఇబ్బందులకు గురవుతు న్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా రేవంత్ రెడ్డి కనీస అవగాహన పరిజ్ఞానం లేకుండా ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇప్పటికి నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలనే కొనసాగిస్తున్నారని తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అత్యవసర, నిర్వహణ పనులను మే 31లోగా పూర్తి చేయాలి!

**- కలెక్టర్ శ్రీ వెంకటేష్ దోత్రే !**



**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా-ప్రతినిధి(నినాదం న్యూస్):**
జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేష్ దోత్రే,అడిషనల్ కలెక్టర్ శ్రీ దీపక్ తివారిగ ఈరోజు రెబ్బెన మండలంలోని ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ రెబ్బెన మరియు ఎంపీపీఎస్ ఎడవెల్లి కాలనీ లలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా జరుగుతున్న అత్యవసర నిర్వహణ పనులను మరియు పనుల నాణ్యతను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీపీ ఎస్సీ కాలనీ రెబ్బెనలో తాగునీటి వసతి సౌకర్యంలో భాగంగా ఏర్పాటుచేసిన స్టెయిన్ లెస్ స్టీల్ వాష్ బేసిన్ మరియు బ్యాటరీ ఆఫ్ టాప్స్ ను పరిశీలించడం జరిగింది.. దీని నిర్మాణం వలన సమయము మరియు నిధులు ఆదా అవుతాయని తెలపడం జరిగినది. తాగునీటి వసతి నకు కేటాయించిన బడ్జెట్లో ఆదా అయ్యే డబ్బుల ద్వారా పాఠశాలలో మరొక తరగతి గదికి విద్యుదీకరణ బడ్జెట్ మంజూరు కానప్పటికీ పాఠశాల మరియు విద్యార్థుల అవసరం రీత్యా తాగునీటి వసతి నకు కేటాయించిన బడ్జెట్లో ఆదా అయ్యే డబ్బుల ను ఇంకొక్క తరగతి గదిలో విద్యుదీకరణ సౌకర్యము కల్పనకు వాడాలని అలాగే మరమ్మత్తుల కొరకు బడ్జెట్ మంజూరి కానప్పటికీ పాఠశాల యొక్క అవసరం రీత్యా కిచెన్ షెడ్ పైకప్పు నీటి లీకేజీ సమస్యను పరిష్కరించడానికి కెమికల్ ట్రీట్మెంట్ ను చేపట్టాలని, వంటగదిలో అవసరమైన రిపేర్లు చేపట్టాలని, పాఠశాలకు గేటును అమర్చాలని, టాయిలెట్ యొక్క ఎత్తును పెంచి బాలురు వాడుకునే విధంగా టాయిలెట్ కి తలుపులు అమర్చి తగు మరమ్మతులు చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ప్రభాకర్ గారిని ఆదేశించడం జరిగింది. పాఠశాల యొక్క వాస్తవిక అవసరాల ను పరిగణనలోకి తీసుకొని అంచనా వ్యయాలను తయారు చేయాలని, పాఠశా లకు అన్ని మాలిక వసతులను సమకూర్చాలని అసిస్టెంట్ ఇంజనీర్ కు సూచించారు.

## విద్యార్థి అక్షయకు ఎమ్మెల్యే సన్మానం



**సిర్పూర్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):**
నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలం అందవెల్లి గ్రామానికి చెందిన బూరం పర్వతాలు - స్వరూప కుమార్తె అక్షయను సోమవారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు సన్మానించారు. ఆసిఫాబాద్ లోని మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ చదివి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధోతుల శ్రీనివాస్, చనకపురే గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ రైల్వే స్టేషన్‌లో గుర్తుతెలియని వృద్ధుడు మృతి

**సిర్పూర్,ఏప్రిల్29(నినాదం న్యూస్):**
సిర్పూర్ నియోజకవర్గం లోని కాగజ్నగర్ రైల్వే స్టేషన్లో సోమవారం ఉదయం గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందాడు. మృతి చెందిన వృద్ధుడు వయసు అందాజా 80 నుండి 85 సంవత్సరాలు ఉంటాయని, వడదెబ్బ చేతనో లేక మరి ఏ ఇతర జబ్బుల చేతనో, సిర్పూర్ కాగజ్నగర్ రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్-2 పిల్లర్ గద్దెపై పడుకుని మరణించి ఉన్నాడని రైల్వే హెడ్ కానిస్టేబుల్ కే.సురేష్ గౌడ్ తెలిపారు. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, మృతుడు లైట్ బ్లూ కలర్ షర్ట్, వైట్ ఆఫ్ బనియన్ ధరించి ఉన్నాడని, మృతుని పక్కన చేతి కర్ర ఉందని రైల్వే హెడ్ కానిస్టేబుల్ కే.సురేష్ గౌడ్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని, ఆచూకీ తెలిసిన వారు 8712658596, 8712658605, 9948481902 నెంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా ఆయన తెలిపారు.

# పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో యువతకు ఉద్యోగాలు కల్పిస్తా

**- కాక కలలను నిజం చేస్తా**
**- పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 29 నినాదం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తానని కాకా వెంకటస్వామి కన్న కలలను నిజం చేస్తానని పెద్దపల్లి ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అన్నారు. సోమవారం కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు కాంగ్రెస్ నేత దుద్దిల శీను బాబుతో కలిసి మాట్లాడారు. ముందుగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో వంశీకృష్ణను శీను బాబులను ఘనంగా సన్మానించారు. పలువురు జూలపల్లికి చెందిన వార్డు సభ్యులు మరియు పెంచికల పేటకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వంశీకృష్ణ మరియు శీనుబాబులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో యువతకు ప్రాధాన్యత ఇచ్చి వివిధ కంపెనీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వారి కొరకు ప్రత్యేకంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కూల్ బెల్ట్ ఏరియాలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఎంపీగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో కాక హయాంలో ప్రతి ఒక్క సింగరేణి కార్మికునికి న్యాయం జరిగిందని ఆయన మనవడిగా ఉండి అన్ని వర్గాలకు న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోలేటి మారుతి సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు తాజా మాజీ సర్పంచ్లు ఆకుల ఓదెలు కటకం రవీందర్ సయ్యద్ అన్వర్ రంగు సత్యనారాయణ గౌడ్ చొప్పరి శేఖర్ తొగరి అశోక్ కోల నరసయ్య గౌడ్ కుక్క రవి హెల్పర్ శ్రీనివాస్ కోల నరేందర్ పిడుగురాళ్ల శేఖర్ ఈడుగురాళ్ల శేఖర్ గడ్డం శ్రీనివాస్ వడ్నాల శ్రీనివాస్ జంగేపల్లి ఎర్రయ్య ఒడ్నాల శ్రీనివాస్ పిడుగు శంకర్ పిడుగు నరసయ్య పెండ్యాల రాజు మల్యాల మహేష్ కాడిపల్లి సుమన్ బిల్లా కృష్ణ కూచన రవి తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలపై ఎన్నికల సిబ్బందికి అవగాహన ఉండాలి

**-జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) :** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఉన్న ఈవీఎం గోడౌను సోమవారం పరిశీలించారు. ఎన్నికల సిబ్బంది శిక్షణలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ఈవీఎంలు, వివి ప్యాడ్స్‌ను కేటాయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రిసెండింగ్ అధికారులు, సహాయ ప్రిసెండింగ్ అధికారులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎం) పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సిబ్బంది ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్ల గురించి తెలుసుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్, కౌంటింగ్ వంటి ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి, శిక్షణ సమయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో పొరపాట్లు జరిగితే చర్యలు తీవ్రస్థాయిలో ఉంటాయన్నారు. ఈవీఎంలు, వీవీప్యాట్‌లపై సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సమస్య తలెత్తిన యెడల తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన అవసరమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్‌డిఓ మధు, తహశీల్దార్ పుల్లయ్య, ఎలక్షన్ సెల్ డిప్యూటీ తహశీల్దార్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సహాయక సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న ఎండలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**భీమదేవరపల్లి ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):** భీమదేవరపల్లి మండలంలో తీవ్రమైన వడగాలులతో పాటు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయి లో 45 డిగ్రీలకు చేరుకునే ప్రమాదం ఉన్నదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రెహమాన్ సూచించారు. సోమవారం మండలంలోని ధాన్యం సేకరిస్తున్న గోదాములలో పనిచేస్తున్న కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ రెహమాన్ మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు అవసరమైతే తప్ప ఎండలో బయటకు వెళ్లొద్దని అన్నారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా కనీసం ప్రతి ఒక్కరూ ఐదు లీటర్ల మంచి నీటిని తాగాలని సూ చించారు. చిన్నారులు ఎండలో ఆడుకోవడానికి వెళ్ల కుండా తల్లిదండ్రులు వారిని కని పెట్టుకుని ఉండాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వారి శరీరాన్ని చల్లటి తడిగుడ్డతో శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల కంటే తక్కువ స్థాయికి వచ్చే వరకూ తుడుస్తూ ఉండాలన్నారు. వడదెబ్బకు గురైన వారిని చికిత్స నిమి త్తం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని పేర్కొన్నారు. డాక్టర్ రెహమాన్ తో పాటు ఆసుపత్రి సిబ్బంది కె ఎల్ ఎన్ స్వామి ఉన్నారు.

## ఐఏఎస్ అధికారి సమక్షంలో లోక సభ ఎన్నికల సూక్ష్మ పరిశీలకుల రాండమైజేషన్

**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 29(నినాదం న్యూస్ ):** లోక సభ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ,సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి సమక్షంలో లోక సభ ఎన్నికల సూక్ష్మ పరిశీలకుల రాండమైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన గదిలో నిర్వహించారు.సూక్ష్మ పరిశీలకుల రెండవ విడత నిర్వహించిన రాండమైజేషన్ కార్యక్రమంలో మొత్తం 329 మంది కి 20 శాతం రిజర్వ్ తో కలుపుకొని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా విధులను కేటాయిస్తూ చేయటం జరిగింది. రెండో విడత రాండమైజేషన్ నిర్వహించిన సూక్ష్మ పరిశీలకు మే 3 వ తేదీన ఉదయాదిత్య భవన్లో మధ్యాహ్నం 3 గంటలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు.ఈ రాండమైజేషన్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ తో పాటు ,జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవెన్యూ అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు ,జిల్లా విద్యాశాఖ అధికారి ట్రైనింగ్ నోడల్ అధికారి బిక్షపతి, డి ఆర్ డి ఓ, మ్యాన్ పవర్ నోడల్ అధికారి నాగిరెడ్డి, పాల్గొన్నారు.

## ట్రస్మా జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక

**-నూతన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా కేశవరెడ్డి, ఏ.బుచ్చిరెడ్డి**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):** రెండేళ్లకాలపరిమితికి పెద్దపల్లి జిల్లాట్రస్మా నూ తన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ మేరకు ఆదివారం సుల్తానాబాద్ మండలం నరసయ్యపల్లె గ్రామంలోని ఫోటో ఫామ్ లో ట్ర స్మా కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించా రు.ఈ కార్యక్రమంలోఎన్నికల నిర్వహణ అధికా రి సంజీవరెడ్డి,లక్ష్మారెడ్డి లను ప్రకటించారు. ఎ న్నికల నిర్వహణ అధికారి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షునిగా ఏ.కేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఏ.బుచ్చిరెడ్డి కోశాధి కారిగా ఓదేలు యాదవ్ ఉపాధ్యక్షులుగా మాటేటి సంజీవ్ కుమార్ (సు ల్తానాబాద్)భాస్కర్ (పెద్దపల్లి)ఆర్.అశోక్ (ము త్తారం)సంయుక్త కార్యదర్శిలు ఏ.కుమార్ (జూ లపల్లి)ప్రచార కార్యదర్శులుగా చదువు వెంకట్ రెడ్డి,అయ్యాజ్,కార్యవర్గ సభ్యులుగా రోహిత్,స తీష్,సురేందర్ రాష్ట్ర ప్రతినిధులుగా అల్లంకి శ్రీని వాస్,మల్లోజుల విజయనంద్,శ్రీనివాస్ రెడ్డి,జే ఉమామహేశ్వర్ తదితరులను ఎన్నుకున్నారు. కాగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర బాధ్యులు యా దగిరి శేఖర్ రావు,ఆర్ వి రమణారావు తదిత రులు పాల్గొన్నారు.

## శుద్ధిచేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి

**-కొనుగోలు కేంద్రాలని తనిఖీ చేసిన రాజేశం**



**మల్లాపూర్ ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) :** మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్, మొగిలిపేట, రాఘవపేట గ్రామాలలో గల సెర్ప్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జె.మల్లేశం సోమవారం తనిఖీ చేశారు. ఈ సంద్భంగా మల్లేశం మాట్లాడుతూ రైతులు శుద్ధిచేసిన నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు. నాణ్యత గల ధాన్యాన్ని విక్రయించి %ూ% గ్రేడ్ రకానికి 2203/-రూ లు, కామన్ గ్రేడ్ రకానికి 2183/- రూ. ల కనీస మద్దతు ధర పొందగలరని అన్నారు. సరియైన విధంగా తూకం జరుగుతుందో లేదో రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఏర్పాటు చేసిన వసతులను, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం దేవరాజ్, వివోఏ లు లావణ్య, రమ్య ఆయా గ్రామాల కొనుగోలు కమిటీ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**భీమదేవరపల్లి ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో సోమవారం రోజు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించగా ఈ శిబిరంలో 100 పైగా వృద్ధులకు,జనాలకు మొబైల్ మెడికేర్ యూనిట్ తో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరం రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పి విజయేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ ఆదేశాల మేరకు నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు.60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దకే వైద్య సేవలు అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊస కోయిల ప్రకాష్, డాక్టర్లు జే కిషన్ రావు, మహమ్మద్ తహర్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది శివకుమార్ గంగాధర్ అనిల్ నరసింహ చారి, నాయకులు గజ్జల రమేష్ ఓల్లల రమేష్ మొండయ్య మరి దేవరాజ్ సుహాసిని బొల్లంపల్లి రాజు అంబాల రాజ్ కుమార్ నాగరాజు, బొల్లి సుమన్, ఆసరి కుమార్, బుచ్చిరెడ్డి రామచంద్రారెడ్డి శ్రీనివాస్ విజయ్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**భీమదేవరపల్లి ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో సోమవారం రోజు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించగా ఈ శిబిరంలో 100 పైగా వృద్ధులకు,జనాలకు మొబైల్ మెడికేర్ యూనిట్ తో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరం రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పి విజయేందర్ రెడ్డి,



వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ ఆదేశాల మేరకు నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు.60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దకే వైద్య సేవలు అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఈ వైద్య శిబిరం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊస కోయిల ప్రకాష్, డాక్టర్లు జే కిషన్ రావు, మహమ్మద్ తహర్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది శివకుమార్ గంగాధర్ అనిల్ నరసింహ చారి, నాయకులు గజ్జల రమేష్ ఓల్లల రమేష్ మొండయ్య మరి దేవరాజ్ సుహాసిని బొల్లంపల్లి రాజు అంబాల రాజ్ కుమార్ నాగరాజు, బొల్లి సుమన్, ఆసరి కుమార్, బుచ్చిరెడ్డి రామచంద్రారెడ్డి శ్రీనివాస్ విజయ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బూర నర్సయ్య గెలుపు కోసమే గడపగడపకు ప్రచారం



**చౌటుప్పల్ ఏప్రిల్ 29 (నినాదం న్యూస్ ):** భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిని గెలిపించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ కోరారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగోజిగూడెం 27వ బూతులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. భువనగిరి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దాసోజు బిక్షమాచారి పిల్ల బుచ్చయ్య మండల ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య యాదవ్, మండల కోశాధికారి ఊదరి రంగయ్య 27వ బూత్ అధ్యక్షులు ఇటికల దామోదర్ రెడ్డి,బాతరాజు ప్రవీణ్ తూర్పునూరి నరసింహ బొడ్డు మల్లేశం, పాల్గొన్నారు. బిజెపి పార్టీకి ఆకర్షితులై బోసి రాజు మరి కొంతమంది యువత పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, ఊదరి లింగస్వామి పిల్ల బాలరాములు, పిల్ల శంకరయ్య,ఎర్ర నరసింహ,ఉదరి అంజయ్య పోలేపల్లి భాస్కర్, బాతరాజు లింగస్వామి గణేష్, ఊదరి అంజయ్య ఎర్ర కృష్ణయ్య పాల్గొన్నారు.

# ఏటీఎంలో చోరీకి దొంగ యత్నం

**కోదాడ, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఏటీఎం చోరీ కలకలం శనివారం రాత్రి చోటుచేసుకుంది. .పోలీసులు, బ్యాంకు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారాం ఆదివారం సెలవు కావడంతో ఏటీఎంలో 10 లక్షలు నగదు పెట్టి అధికారులు వెళ్లిపోయారు. కాగా వినియోగదారులు వివిధ అవసరాల నిమిత్తం 1,82,000 రూపాయల నగదును డ్రా చేశారు. ఈ క్రమంలోనే శనివారం రాత్రి ఓ ఘరానా దొంగ ఏటీఎంలోకి చొరబడ్డాడు. గ్యాస్ కట్టర్ తో కట్ చేసి డబ్బులు బయటికి తీసే క్రమంలో, షార్ట్ సర్క్యూట్ కారణంగా ఎనిమిది లక్షల 12 వేల రూపాయలు ఖాళీ బూడిద అయిపోయాయి.

# భువనగిరి ఎంపీ స్థానాన్ని గెలిపించుకొని కెసిఆర్‌కు కానుక ఇవ్వాలి

**చౌటుప్పల్ ఏప్రిల్ 29(నినాదం న్యూస్ )**చౌటుప్పల్ మండల మున్సిపాలిటీ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం హాజరై నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు క్షేత్రస్థాయిలో గ్రామాలలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలని ప్రజలకు వివరించి నేడు శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు మహిళలకు యువకులకు వృద్ధులకు



ఉచిత కళ్యేబొల్లి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత చేతులెత్తేసిన వైనాన్ని ప్రజలకు వివరించి ప్రతి ఒక్క ఓటరుని చైతన్యపరిచి బిఆర్ఎస్ పార్టీకి అత్యధికంగా ఓట్లు వేయించి భువనగిరి ఎంపీ సీటు గెలిపించుకొని కెసిఆర్ కి కానుక ఇవ్వాలన్నారు ప్రతి ఒక్క కార్యకర్త అంకితభావంతో పనిచేయాలన్నారు కొంతమంది నాయకులు స్వార్థంతో స్వప్రయోజనాల కోసం పార్టీ మారిన కార్యకర్తలు ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు అవుతారని ప్రజా ప్రతినిధులు అవుతారని అందరికీపార్టీ అండగా ఉంటుందన్నారు ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి కొత్త పర్వతాలు యాదవ్ మున్సిపాలిటీ మండల ప్రధాన కార్యదర్శిలు గుండెబోయిన వెంకటేష్ యాదవ్ ఢిల్లీ మాధవరెడ్డి అల్మాస్పేట కృష్ణ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ యాట యోగానందం మాజీ సర్పంచులు ఎలువర్తి యాదగిరి మల్లేశం గౌడ్ సుర్కంటి రామిరెడ్డి గంగాదేవి రమేష్ బాబు శిగ మహేష్ దోర్నాలనరేష్ శివ చేవగోని మహేష్ గౌడ్ ఆకాష్ రెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ లోకసభ స్థానం నుండి నామినేషన్లను ఉపసంహరించుకున్న 9 మంది అభ్యర్థులు

**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):** సోమవారం నాటి నామినేషన్ల ఉపసంహరణ అనంతరం నల్గొండ లోకసభ స్థానానికి 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి చాంబర్లో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాణిక్ రావు సూర్యవంశీ తో కలిసి ఏర్పాటుచేసిన మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ నల్గొండ లోక సభ స్థానానికి మొత్తం 31 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ఉపసంహరణ గడువైన సోమవారం 9 మంది అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, దీంతో 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులందరికీ ఎన్నికల నిబంధనల ప్రకారం గుర్తులు సైతం కేటాయించినట్లు తెలిపారు.నల్గొండ లోకసభ నియోజకవర్గం పరిధిలో మొత్తం 17 లక్షల 25,465 మంది ఓటర్లు ఉండగా, అందులో ఎనిమిది లక్షల 80,453 మంది మహిళా ఓటర్లు ,ఎనిమిది లక్షల44,843 మంది పురుష ఓటర్లు ఉన్నారని ,7739 మంది సర్వీస్ ఓటర్లు, 18 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు ఉన్న, మొదటిసారి ఓటు హక్కు వచ్చినవారు 61143 మంది, 85 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 9592 మంది,




దివ్యంగ ఓటర్లు 33,890 మంది నమోదయ్యారని ఆమె వెల్లడించారు.ఓటర్లలో ప్రత్యేకించి నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారిని చేతన్యం చేసేందుకుగాను జిల్లా వ్యాప్తంగా 5 కే రన్లు, 2 కే రన్లతో పాటు, ఈవీఎం ల పై ఓటరు అవగాహన కై కటౌట్లు ,హెూర్డింగ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటిసారి ఓటు హక్కు పొందిన వారందరూ స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, అలాగే దివ్యంగ ఓటర్లకు మే 3 వ తేదీ నుండి హెూమ్ వోటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, ఇందుకుగాను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఒక్కో బృందానికి సూక్ష్మ పరిశీలకులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు . ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని, వీరందరూ నల్గొండ లోకసభ పరిధిలో ఏర్పాటు చేసే 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని కోరారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలన్ని సంబంధిత అసెంబ్లీ నియోజక వర్గాలకు పంపించడం జరిగిందని, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో రాండమైజేషన్ తర్వాత పోలింగ్ కేంద్రాలకు పంపించనున్నట్లు తెలిపారు.పోటీలో ఉన్న అభ్యర్థులందరూ కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల ప్రవర్తన నియమాలని తప్పకుండా పాటించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి సక్రమ అమలుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 5 కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం కోసం అభ్యర్థులు ఎం సి ఎం సి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఎవరైనా అనుమతి లేకుండా ప్రచారం నిర్వహించినట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ స్థలాలు ఆస్తులపై ప్రచారం నిర్వహించకూడదని, ప్రైవేటు వ్యక్తుల ఇండ్లపై ప్రచారం చేసినప్పటికీ సంబంధిత యజమాని అనుమతి తీసుకోవాలని తెలియజేశారు. వాహనాలు, ఇతర అనుమతులకు కలెక్టర్ కార్యాలయంలో సువిధ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు పనిచేసే విధంగా ఇక్కడ అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, ఆన్లైన్ లోనే కాకుండా ఆఫ్ లైన్ ద్వారా సైతం అనుమతులు తీసుకోవచ్చని, పార్లమెంటు నియోజకవర్గం మొత్తానికి రిటర్నింగ్ అధికారి ద్వారా , సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గం వరకైతే ఆయా ఏఆర్ఓ ల ద్వారా అనుమతులు తీసుకోవాలని చెప్పారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులకై సమాచారానికై జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని 1950 హెల్ప్ లైన్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో స్వేచ్ఛగా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని,ఈ నెల 25 వ తేదీ నుండి ఓటర్ చీటీలను సైతం పంపిణీ చేయడం మొదలుపెట్టామని, వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని ,ప్రత్యేకించి ఒక మెడికల్ కిట్టును ఏర్పాటు చేసి అందులో ప్రత్యేకంగా ఓ ఆర్ఎస్ పాకెట్లు, మందులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు .అన్ని పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, లైట్లు, ఫ్యాన్ వంటివి ఏర్పాటు చేశామని అందువల్ల జిల్లాలోని ఓటర్లందరూ పెద్ద ఎత్తున మే 13 వ తేదీ నిర్వహించే లోకసభ ఎన్నికల పోలింగ్ లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. నల్గొండ పార్లమెంటుకు నిర్వహించే ఎన్నికలను పరిశీలించేందుకుగాను కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశిని సాధారణ పరిశీలకులుగా నియమించిందని, అన్ని పార్టీల అభ్యర్థులు అలాగే జిల్లా ప్రజలు ఎన్నికలకు సంబంధించి ఏవైనా ప్రత్యేకించి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి వీరి అధికారిక ఫోన్ నెంబర్ 7337046757 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు.జిల్లా ఎస్పీ చందన దీప్తి మాట్లాడుతూ లోక సభ ఎన్నికల ప్రవర్తనా నియమాలు అమలలో భాగంగా ఇదివరకే నగదు, మద్యం ,ఇతర విలువైన ఆభరణాలు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు కేవలం రెండు వారాలు మాత్రమే మిగిలి ఉన్నందున మరింత జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. 50 వేలకు మించి నగదు వెల్లెవారు సరైన విధంగా ఆధారాలతో సహా వెళ్లినట్లయితే ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం జరుగుతుందని, అక్రమంగా తీసుకువెళ్లే నగదు బంగారు మద్యం తదితర వాటిని విడుదల చేసే విషయంలో తక్షణమే స్పందిస్తున్నట్లు ఆమె వెల్లడించారు .ఈ మీడియా ప్రతినిధుల సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ లోకసభ ఎన్నికల డిప్యూటీ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు హాజరయ్యారు.

# రిజర్వేషన్ల రద్దుపై ప్రమాణానికి సిద్ధమా?

**-మీకు దమ్ముంటే ప్రమాణం చేద్దాం రండి**
**-డేట్, టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి**
**-నేను అవినీతిపరుడినైతే అధికారంలో ఉంటూ ఏం పీకినట్లు?**
**-మీ ఆస్తులపై, నా ఆస్తిపాస్తులపై విచారణకు సిద్ధమా?**
**-కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై నిప్పులు చెరిగిన బండి సంజయ్**



**కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం న్యూస్ ):** కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొట్టిపారేశారు. ఓడిపోతారనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై ఒకే స్వరాన్ని విన్పిస్తూ ప్రజల్లో భయందోళనలను సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయా నేతలకు సవాల్ విసిరారు 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం యధాతథంగా కొనసాగిస్తుంది. ఈ మాటకు మేం కట్టుబడి ఉన్నాం. ఇదే విషయంపై బీజేపీ పక్షాన నేను ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నా. మా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని కూడా ఒప్పించి తీసుకొస్తా డేట్, టైం, వేదిక మీరే ఫిక్స్ చేయండి. అదే సమయంలో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైన, సుప్రీం తీర్పుకు వ్యతిరేకమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రమాణం చేసే దమ్ము మీకుందా అని సీఎం, కేటీఆర్ లకు సవాల్ విసిరారు. రిజర్వేషన్ల రద్దు పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుమ్మక్కై ప్రజల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. బండి సంజయ్ అవినీతిపరుడంటూ కేటీఆర్, పొన్నం ప్రభాకర్ చేసిన ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. నేను అవినీతికి పాల్పడితే ఇన్నాళ్లు అధికారంలో ఉన్నది మీరే కదా నాపై ఎందుకు చర్యలు తీసుకోలే ఎందుకు ఆధారాలు చూపలే. 10 ఏళ్లు అధికారంలో ఉండి ఏం పీకినవ్. మీ ఆస్తిపాస్తులపై, నా ఆస్తిపాస్తులపై విచారణకు సిద్ధమా నేను రడి అట్లాడే అవినీతి, ఆస్తులపై దేవుడి ముందు ప్రమాణం చేసేందుకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. ఈరోజు ఉదయం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో వివిధ టీవీ ఛానళ్ల ప్రతినిధులు బండిసంజయ్ ను కలిసి రిజర్వేషన్ల రద్దు, హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తోందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను ప్రస్తావించగా సంజయ్ పై విధంగా స్పందించారు. ఏమన్నారంటే,తెలంగాణలో బీఆర్ఎస్ భూస్తాపితం కావడానికి ప్రధాన కారణం కేటీఆర్. జనం ఛీ కొట్టినా ఆయనకు అహంకారం తగ్గలేదు. కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నడు. అమెరికాలో చిప్పలు కడిగిన బతుకు నీది. మీ అయ్య లేకపోతే నిన్ను కుక్కలు కూడా దేఖవు. అమెరికాలో రబ్బరు చెప్పులు, ముడతల చొక్కతో తిరిగే నువ్వు మీ అయ్య టీఆర్ఎస్ పెడితే వచ్చి సిరిసిల్ల టిక్కెట్ పై పోటీ చేసి కేకే మహేందర్ రెడ్డి పొట్ట కొట్టిన నీచుడివి. నేను మా అయ్య పేరు చెప్పుకుని రాలే. 1994లోనే అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా గెలిచిన. ఆ తరువాత కూడా మళ్లీ డైటరెక్టర్ గా గెలిచిన. 2005 నుండి రెండు సార్లు కార్పొరేటర్ గా పోటీ చేసిన గెలిచిన. 2014, 18లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన. 2019లో ఎంపీగా పోటీ చేసి 89 వేలకుపైగా మెజారిటీతో గెలిచిన. బండి సంజయ్ 5 ఏళ్లు గాలి తిరుగుళ్లు, గాలి మాటలు చెప్పుడు తప్ప ఏం తెలుసని అంటావా? మీ లెక్క గాలి మాటలు చెప్పి వేల కోట్లు దోచుకోవడం నాకు తెల్వదు. మీ చెల్లి లెక్క గాలి మాటలు చెప్పి పంజాబ్, ఢిల్లీలో లిక్కర్ దందాలు చేయడం తెల్వదు అన్నారు.

# ఓట్ల కోసం రాముడితో రాజకీయమా

**-ప్రజలకు సేవ చేస్తే వాళ్లే గెలిపిస్తారు.**
**-టిఆర్ఎస్ బిజెపిలకు ఓట్లు అడిగే అర్హత లేదు**
**-డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



**జమ్మికుంట,ఏప్రిల్29( నినాదం న్యూస్):** రాముని మీద రాజకీయం చేస్తే ఓట్లు రావని, ఓట్ల కోసం దేవుని అక్షింతలు ఇంటింటికి పంపించారని, వారి మీద వారికి నమ్మకం లేకనే దేవుళ్లను వాడుకుంటున్నారని బీజేపీ పార్టీని ఉద్దేశిస్తూ డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ఆ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం జరగనున్న జన జాతర సభ ప్రాంగణాన్ని, హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్న హయాంలో రూ.20 వేల కోట్ల రూపాయలను కొట్టేసాడని, తాళిబొట్టు అమ్ముకున్న అనే వ్యక్తి కి ఆలి విలువ ఏం తెలుస్తుందని బీజేపీ నేతలను ఉద్దేశిస్తూ ఘాటుగా విమర్శలు చేశారు. సీబీఐ, ఈడి, ఇటీ దర్యాప్తు సంస్థలను దగ్గర పెట్టుకుని ఇతర పార్టీల నాయకులను బెదిరింపులకు పాల్పడుతూ ఆటాడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్ట్రో బాండ్లను విడుదల చేయటం లేదని, అర్హులు కానీ వ్యక్తులు కూడా ఎన్నికల బాండులను కొన్నారని. దేశంలో దాదాపు 20 కంపెనీలు ఉన్నాయని,బిజెపి అవినీతికి ఇదే నిదర్శనమని చెప్పుకొచ్చారు. నరేంద్ర మోడీ మాట్లాడే తీరును చూస్తుంటే దయ్యాలు వేదాలు వర్ధించినట్లు ఉందని ఎద్దేవా చేశారు.బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కి చదువు లేదని, పొద్దున లేస్తే దేవుడి పేరు తప్ప ఏమీ చేయడని పేర్కొన్నారు. గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఒక నియంతను బొంద పెట్టారని, రానున్న ఎన్నికలలో కేంద్రంలో కూడా ఇలాగే జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు స్థానికుడని, 2004 లో చొప్పదండి నియోజకవర్గం నుండి కేసీఆర్ ఇచ్చిన బీఫామ్ పోటీలో నిలిచారని, 2009 లో కరీంనగర్ నుండి పోటీ చేశారని గుర్తు చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి జనజాతర బహిరంగ సభకి సర్వం సిద్ధం

**జమ్మికుంట,ఏప్రిల్29( ప్రజా జ్యోతి):** లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు హుజురాబాద్ నియోజకవర్గంలో ని జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న జనజాతర బహిరంగ సభకు రానున్నారు..కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు తరపున ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నేపథ్యంలో జనజాతరకు 7 అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రజలు ముఖ్యంగా హుజురాబాద్, హుస్నాబాద్, మనకొండూర్ నియోజకర్గాల నుండి జనాన్ని భారీఎత్తున తరలించేందుకు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు..జనజాతరకు దాదాపు 50 వేల నుండి 80వేల మందిని తరలించి సభను విజయవంతం చేసేందుకు సంకల్పించారు. సభకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు.

# భారీ కాన్వాయ్‌తో పాడి కౌశిక్ రెడ్డి ప్రచారం



**జమ్మికుంట,ఏప్రిల్29 (నినాదం న్యూస్):** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో హుజురాబాద్ నియోజకవర్గం లోని కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో రోడ్ షో లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వీణవంక నుంచి భారీ కాన్వయతో బయలుదేరారు. సుమారు 500 వాహనాలతో రోడ్ షో కార్య క్రమానికి బయలుదేరారు. కిలోమీటర్ల పొడవునా కాన్వాయ్ తో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెళుతుండడంతో హుజురాబాద్ లోని బీఆర్ఎస్ నాయకుల్లో కొత్త జోష్ వచ్చింది. రోడ్ షో సందర్భంగా వీణవంక నుంచి బయలుదేరిన కౌశిక్ రెడ్డికి అడుగున ప్రజలు నీరాజనం పట్టారు.రోడ్ షో జరిగే శనిగరం చేరుకోగానే ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి కౌశిక్ రెడ్డి తో పార్లమెంటు బి ఆర్ ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ పై పూల వర్షం కురిపించారు. రోడ్ షో లో భాగంగా మహిళలు అధిక సంఖ్యలో హాజరై బీఆర్ఎస్ కు మద్దతు తెలపడంతో ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఎప్పుడు పోటీ చేసిన ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కమలాపూర్ మండలంలోని బత్తివానిపల్లి గ్రామంలో ఉన్న హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం మొదలుపెడతారు.. గతంలో హనుమకొండ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పుడు కూడా ఇదే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం మొదలుపెట్టేవారని దానిలో భాగంగానే సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి బిఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఎంపీగా ఉన్నటువంటి కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజలకు అందుబాటులో ఉన్నానని బోయినపల్లి తెలిపారు..

# మే 8న వేములవాడకు ప్రధాని మోదీ రాక?

**-మోదీ సభ విజయవంతంపై బీజేపీ ఫోకస్**
**-సభను సక్సెస్ చేయాలని కార్యకర్తలకు బండి సంజయ్ పిలుపు**
**-శక్తి కేంద్ర ఇంఛార్జీలతో సమావేశమైన సంజయ్**

**కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం న్యూస్ )** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే నెల 8న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించే అవకాశముంది. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం నుండి రాష్ట్ర కార్యాలయానికి సమాచారం పంపింది. పార్టీ వర్గాల సమాచారం మేరకు ఆరోజు ఉదయం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వేములవాడలో పర్యటిస్తారు. ప్రధాని రాక సమాచారాన్ని అందుకున్న జిల్లా నాయకత్వం సభాస్థలి, ఏర్పాట్లపై దృష్టి సారించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి వేములవాడ రానున్న నేపథ్యంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ఎములాడ రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించేలా పార్టీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఉదయం 10 గంటలకు రాజన్న దర్శనాంతరం ఎములాడలో ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభకు హాజరై మోదీ ప్రసంగించేలా షెడ్యూల్ ను ఖరారు చేయనున్నారు. ప్రధాని పర్యటన పూర్తి షెడ్యూల్ రెండు, మూడు రోజుల్లో అధికారికంగా వెల్లడయ్యే అవకాశముంది. మరోవైపు ఈరోజు ఎంపీ కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ శక్తి కేంద్ర ఇంఛార్జీల సమావేశం జరిగింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ తోపాటు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, జిల్లా ఇంఛార్జ్ మీసాల చంద్రయ్య, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రధాని మోదీ ఈనెల 8న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో వేములవాడలో బహిరంగ సభను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామని, సభను దిగ్విజయం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.